بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ     نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ     وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

సంపుటి 1

సంచిక 26

వార్షిక చందా 300/-రూ॥

వార పత్రిక

# బదర్

ఖాదియాన్

The Weekly BADAR Qadian TELUGU

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

www.akhbarbadrqadian.in

28 జుల్ ఖాయిదా 1437 హి.ఖ, 01 తబూక్ 1395, హి.శ, 01 సెప్టెంబర్ 2016

## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ ముమినీన్ అయ్యదహు తాలా బినస్రిహిల్ అజీజ్ అల్లాహ్ తాలా దయతో క్షేమంగానే యున్నారు. అల్‌హందులిల్లాహ్.

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ ఆయురారోగ్యము, ఉన్నత ఆశయాల సాధన, ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు కొనసాగించ గలరు. అల్లాహ్ తాలా అనుక్షణం హుజూర్ ను రక్షించుచు సహాయ, సహకారాము అందించుగాక! *(ఆమీన్)*

**ఆకాశ సాక్షాధారాలు, పవిత్ర ఖుర్‌ఆన్ ఖచ్చితమైన ఆధారాలు, హదీసుల విశ్లేషణలు మొ॥నవి అన్నియు నన్ను నేను మసీహ్ మౌవూద్‌గా ప్రకటించుకొనుటకు బలవంతము చేశాయి...... నేను చికటి గదులలో ఉండేవాడిని, నా గురించి ఎవరికి తెలియదు. నాకు ఒక గుర్తింపు కావాలని నేను ఏనాడు ఆశించలేదు. అతడే నన్ను ఈ చికటి గదుల నుండి బయటకు తీసుకవచ్చెను. నేను అపరిచితుడిగానే ఉంటు, అపరిచితుడిగానే మరణించాలని ఆశించాను. కాని నీ గౌరవంను ప్రపంచ మంతట చాటి చెప్పెదనని అతడే నాకు తెలిపెను. ( ఉపదేశములు : హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం)**

మేము ఇప్పుడు మీ అనుమానములకు సమాధానము నిచ్చెదము. ఈ సమాధానములను కొందరు సత్య ప్రియులు నా నుండి కోరుకొనిరి. ఆ సత్య ప్రియులలో అనేకులను పట్యాల నివాసి అయిన అబ్దుల్ హకీం ఖాన్ అసిస్టెంట్ సర్జన్ తన ఉపన్యాసముల, ప్రసంగముల ద్వార అనుమానితుల్నిగా మార్చెను. అంతేగాక తనపై తాను చెరగని భ్రష్టత్వపు ముద్రను వేసుకొని, దానిపైనే తనువు చాలించుటకు సిద్ధపడెను. అందుకే నేను షహజహాన్ పూర్‌కు చెందిన మున్షి బుర్హానుల్ హఖ్ గారి కోరిక మెరకు ఈ కొన్ని అనుమానములకు సమాధానములు వ్రాస్తున్నాను. కావున నేను మున్షి బుర్హానుల్ హఖ్ లేఖ ప్రతిని ప్రతి ప్రశ్న లో పేర్కొనుచు, వాటికి సమాధానంను ఇచ్చెదను. వబిల్లాహి తౌఫీఖ్.

ప్రశ్న (1): (నా పుస్తకమైన) తర్యాకుల్ ఖులూబ్, పుట 157లో ఇలా గలదు. నా ఉపన్యాసంలో హజ్రత్ మసీహ్‌పై నాకు నేనే ప్రధాన్యతను చేకూర్చుకున్నానని ఇచట మీరు భావించుకోకూడదు. ఎందుకనగా ఇది కేవలం ప్రవక్త కాని వ్యక్తికి కూడ ప్రవక్తపై లభించే ఒక శాఖ పరమైన ప్రాధాన్యత మాత్రమే. మరల రియూయు సంపుటి1, సంచిక 6, పుట 257లో అల్లాహ్ తాలా ఈ సమాజంలో మసీహ్ మౌవూద్‌ను పంపెను. అతడు పూర్వపు మసీహ్ కన్న తన పేరు, ప్రఖ్యాతలలో చాలా గొప్పవాడని వ్రాసి యున్నది. మరల రియూయు పుట 478 లో ఎవరి అర చేతిలో నా ప్రాణమున్నదో అతని సాక్షిగా తెల్పునది ఏమనగా, ఒకవేళ మరియమ్మ కుమారుడైన ఏసు నా కాలంలో ఉన్నచో నేను చేసిన ఇస్లాం సేవలో కొద్ది పాటి సేవ కూడ చేసేవాడు కాదు.. నా ద్వార బహిర్గతమైన ఇస్లాం ఘనత అతని నుండి బహిర్గతమయ్యేది కాదని కూడ వ్రాసి యున్నది. సారంశమేమనగా ఈ రెండు వాక్యాలలో విభేదం గలదు.

సమాధానం: గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటనగా నేను మసీహ్ మౌవూద్‌గా గుర్తించబడడంలో లేదా మరియమ్మ కుమారుడైన ఏసు కన్న నేను గొప్పవాడినని ప్రకటించుకోవడంలో నాకు ఎలాంటి ఆనందము లేదు. ఈ విషయంను కూడ అల్లాహ్ తాలా గుర్తెరుగును. "ఖుల్ ఉజర్రిదు నఫ్‌సి మిన్ జురుబుల్ కితాబి" అని అల్లాహ్ తాలా నా అంతరాత్మలో తన పవిత్ర సందేశము ద్వారా నాకు ఈ విషయంను తెలియజేయడం జరిగినది. అనగా నీవు వారితో ఇట్లనుము, నేను ఎలాంటి బిరుదులను కోరుకోవడం లేదు. నా లక్ష్యము, నా గమ్యం ఆ బిరుదుల నుండి చాలా దూరంలో ఉన్నది. బిరుదులను అల్లాహ్ తాలా ఇచ్చును. అందులో నా ప్రమేయం ఏమియు లేదు. కాని నేను అలా ఎందుకు వ్రాస్తాను, ఆ రెండు వాక్యాలలో విభేదాలు ఎందుకు ఉన్నాయని ప్రశ్నించినచో అందుకు సమాధానం ఏమనగా ఇది కేవలం నేను బరాహీనే అహ్మదియ్యాలో మరియమ్మ కుమారుడు ఏసు ఆకాశం నుండి వచ్చునని వ్రాసినటువంటి విభేదము మాత్రమే నని గుర్తుంచుకోవాలి. కాని ఆ తరువాత కాలంలో నేను మసీహ్ మౌవూద్‌నని ప్రకటించు కోవడం జరిగినది. ఈ విభేదానికి కూడ ఈ విధానమే కారణం. అల్లాహ్ తాలా బరాహీనే అహ్మదియ్యాలో నా నామమును ఏసు అని ప్రస్తావించినను. మరియు నీ రాకను గూర్చి దైవం, అతని ప్రవక్త ఇరువురు భవిష్యవాణిని చేసిరని నాకు తెల్పినను ఒక సమాజం మొత్తం హజ్రత్ ఈసా ఆకాశం నుండి అవతరించుననే అభిమతంను కల్గియున్నందున నేను కూడ అదే అభిమతంను కల్గి యున్నాను. అందువలనే నేను దైవవాణిని బాహ్యంగా నాపై వర్ణించుకోలేదు. అంతేగాకుండా ఆ దైవవాణికి మరో భాష్యంను వివరిస్తు, నేను కూడ సాధారణ ముసల్మానుల వలే అభిమతాన్ని కల్గి యుంటిని. ఆ అభిమతమునే నేను బరాహీనే అహ్మదియ్యాలో ప్రచురించాను. కాని తరువాత కాలంలో రావలసిన మసీహ్ మౌవూద్‌వు నీవే నని నాపై వర్షం వలే దైవవాణి అవతరించినది. అంతేగాకా అందుకు తోడుగా అనేక నిదర్శనములు కూడ బహిర్గతమైనాయి. ఆకాశం, భూమి రెండు నా నిదర్శనం కొరకు నిలబడినాయి. కలియుగంలో రావలసిన మసీహ్‌ను నేనే అనే సిద్ధాంతము వైపునకు దేవుని కాంతి వంతమైన నిదర్శనములు నన్ను లాక్కొచ్చాయి. వాస్తవానికి నేను బరాహీనే అహ్మదియ్యాలో ప్రకటించిన అభిమతమే నాది. మరల నేను ఆ దైవ వాణులపై సంతృప్తి చెందక ఆ దైవవాణులను పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తులతో పోల్చి చూసినాను. అప్పుడే మరియమ్మ కుమారుడైన ఏసు మరణించాడని, మసీహ్ మౌవూద్ నామమంతో రాబోవు చివరి ఖలీఫ ఈ సమాజంలో నుండే వచ్చుననే వాస్తవము పవిత్ర ఖుర్‌ఆన్ సూక్తుల ఆధారంగా బయటపడినది. ఏ విధముగానైతే సూర్యుడు ఉదయించగానే చికటి దూరమవుతుందో అదే విధముగా వందల నిదర్శనాలు, ఆకాశ సాక్షాధారాలు, పవిత్ర ఖుర్‌ఆన్ ఖచ్చితమైన ఆధారాలు, హదీసుల విశ్లేషణలు మొ॥నవి అన్నియు నన్ను నేను మసీహ్ మౌవూద్‌గా ప్రకటించుకొనుటకు బలవంతము చేశాయి. నేను ఏనాడు ఈ స్థానంను కోరుకోలేదు. నేను కేవలం దైవ సంతృప్తినే ఆశించేవాడిని. నేను చికటి గదులలో ఉండేవాడిని, నా గురించి ఎవరికి తెలియదు. నాకు ఒక గుర్తింపు కావాలని నేను ఏనాడు ఆశించలేదు. అతడే నన్ను ఈ చికటి గదుల నుండి బయటకు తీసుకవచ్చెను. నేను అపరిచితుడిగానే ఉంటు, అపరిచితుడిగానే మరణించాలని ఆశించాను. కాని నీ గౌరవంను ప్రపంచ మంతట చాటి చెప్పెదనని అతడే నాకు తెలిపెను. కావున నీవు ఇలా ఎందుకు చేసావు? అని మీరు ఆ దేవుడినే నిలదీయండి. ఇందులో నా తప్పిదము ఎక్కడ ఉంది?. అదే విధముగా ప్రారంభము నుండి మరియమ్మ కుమారుడైన ఏసుతో నాకు పోలికలు ఏమిటి? అతడు ఒక ప్రవక్త, దేవుని ప్రియమైన వారిలో ఒకరనే అభిమతం నాకు ఉండేది. ఒక వేళ ఏదైన అంశంలో నా ప్రాధాన్యత బహిర్గతమైనచో, అది కేవలం శాఖ పరమైనది గానే భావించాను. కాని తరువాత కాలంలో అల్లాహ్ తాలా వర్షం వలే నాపై దైవవాణిని కురిపించుచు, నా అభిమతంను మార్చివేసెను. అంతేగాక ప్రవక్త అనే బిరుదుతో నన్ను సత్కరించెను. అనగా ఒక విధముగా ప్రవక్తగా, మరొ విధముగా సామాజికుడిగా. అదే విధముగా ఉదాహరణ కొరకు నేను కొన్ని దైవావాణిలను ఈ పుస్తకములోనే వ్రాసినాను. వాటి నుండి కూడ మరియమ్మ కుమారుడైన ఏసుకు భిన్నంగా నా గురించి అల్లాహ్ తాలా ఏమని తెల్పినాడో బహిర్గతం అవుతుంది. 23 సంవత్సరల నుండి క్రమంగా నాపై అవతరించిన దైవ వాణులను నేను ఏవిధముగా ఖండించగలను. నా కన్న పూర్వం గడిచిన వారందరిపై అవతరించిన దైవవాణులను విశ్వసించినట్లే నాపై అవతరించిన దైవవాణులను కూడ నేను విశ్వసిస్తున్నాను. అంతేగాకా ఏవిధముగా నైతే మరియమ్మ కుమారుడైన ఏసు మూసా ప్రవక్త చివరి ఖలీఫాగా అవతరించెనో, అదే విధముగా నేను కూడ ప్రవక్తలందరిలో ఉత్తమమైన ప్రవక్త గారి చివరి ఖలీఫాను. అందువలనే అల్లాహ్ తాలా అతని కన్న తక్కువ స్థాయిలో నన్ను నిలుపలేదు. ఏవరి హృదయంలో మసీహ్ యొక్క అభిమానం ఆరాధన స్థాయికి చెరుకున్నదో వారు నా ఈ వాక్యములను భరించలేరనే విషయం కూడ నాకు తెలుసు. అయిన కూడ నేను అట్టి వారిని పట్టించుకోను. ఈ విషయంలో నేను ఏమి చేయగలను, ఏ విధముగా నేను అల్లాహ్ ఆదేశాలను వీడగలను, దేవుడు నాకు ప్రసాదించిన తేజస్సును వీడి, నేను ఎందుకు చీకటిని స్వీకరించెదను. సారంశమేమనగా నా వాక్యములలో ఎలాంటి విభేదాలు లేవు. నేను కేవలం అల్లాహ్ దైవవాణిని మాత్రమే అనుసరిస్తున్నాను. నాకు పూర్తి అవగాహన కల్గనంత వరకు నా ప్రారంభములో గల అభిమతంనే నేను వ్యక్త పర్చినాను. కాని నాకు అల్లాహ్ తాలా నుండి పూర్తి అవగాహన లభించిన పిదప నేను ఆ అభిమతంనకు స్వస్తి పలికాను. నేను ఒక సాధారణ మానవుడిని మాత్రమే, నాకు బ్రహ్మ రహస్యములన్ని తెలుసునని నేను ఏనాడు వాగ్దానం చేయలేదు. విషయం మాత్రము ఇదియే. ఎవరు స్వీకరించిన, స్వీకరించకున్న దేవుడు ఇలా ఎందుకు చేసాడన్నది మాత్రం నాకు తెలియదు. కాని క్రైస్తవులకు భిన్నంగా ఆకాశంపై అల్లాహ్ పౌరుషం ఉద్రేకంగా ఉన్నదనే విషయం మాత్రం నాకు తెలుసు. వారు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త (స)ను అగౌరవ పర్చుటకు ఉపయోగించిన పదాల వలన బహుశా ఆకాశమే ముక్కలు చెక్కలయ్యేది. అందుకే అల్లాహ్ తాలా ఆ ఘనత గల ప్రవక్త అతి చిన్న సేవకుని స్థానం ఇస్రాయీల మరియమ్మ కుమారుడైన ఏసు కన్న గొప్పదని నిరూపించ దలచినాడు. ఈ వాక్యముతో ఏవరికైన పౌరుషం పొడుచుకొచ్చినచో వారు ఆ పౌరుషం తోనే మరణించండి. కాని వాస్తవానికి దేవుడు ఏదైతే చేసి చూపాలనుకున్నాడో చేసి చూపినాడు. అతను కోరుకొను దానిని నెరవేర్చుకో గల సమర్ధుడు. నీవు అలా ఎందుకు చేశావని అతనిని ప్రశ్నించగల అర్హత మానవునికి గలదా?.

(హఖీ ఖతుల్ వహి, రుహాని ఖజాయిన్ సంపుటి 22, పుట 152-155)

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

(8వ పేజిలో తరువాత భాగం)
అలైహిస్సలాంను బలిదానము చేసే బదులు, వారి మెడను కత్తితో కోసే బదులు, మానవులను బలిదానము చేసే ఆ కాలపు శాశ్వత ఆచారమును అంతము చేసిరని, ఇక ముందు మానవుని బదులు పశువులను బలిదానమివ్వబడునని ముస్లిములకు బోధించబడెను. కాని ముస్లిం దేశములలో మానవుల ప్రాణాలను పశువు కంటే హీనముగా చూడబడుచున్నది. అమాయక ప్రాణాలను, పిల్లలను, స్త్రీలను ఆత్మాహుతి దాడులతో ముక్కలు ముక్కలు చేయుచున్నారు. వారిని గుర్తించడం, శరీరములోని ఏ భాగమని, ఎక్కడెక్కడ పడినది గుర్తించడము కష్టతరమైపోవును. ఇంటి నుండి ఒక బాలుడు బయలు దేరగా సాయంత్రం తిరిగి ఇంటికి వచ్చునా? అతని శవము గుర్తించబడునా లేదా అని తల్లిదండ్రులు భయంనొందుచున్నారు. పండుగ రోజు కూడ ఇటువంటి క్రూర పనులు జరుగుచున్నవి. (నిన్న) అఫ్ఘానిస్తాన్‌లో కూడ పండుగ రోజున విస్ఫోటమైనది. డజన్ల కొద్ది ప్రజలు చనిపోయిరి. షామ్, సీరియాలో ఇప్పుడు పరిస్థితులు మంచిగా లేవు. అటు ప్రభుత్వము గాని, ఇటు ప్రభుత్వ వ్యతిరేక పక్షములు గాని న్యాయముగా వ్యవహరించడం లేదు. వీరిలో ఉగ్రవాద సంస్థలు లేదా ఇతర సంఘములు ప్రవేశించినవని అందురు. ఎవరు కూడ వివేకము, న్యాయముగా ప్రవర్తించడం లేదు. వివేకము అటుంచగా తమ కార్యములలో, అమాయకుల ప్రాణాలను బలిగొనడంలో కూడ అధములైరి. ఇది ఒక్క దేశ పరిస్థితి కాదు. ప్రపంచమంతటా ఇదే స్థితి గలదు.

హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం, హజ్రత్ ఇస్మాయీల్ అలైహిస్సలాం దైవ ఏకత్వ స్థాపన కొరకు ఖానా కాబా పునాదులను పునర్నిర్మించిరి. తర్వాత ఒక సర్వోన్నత ప్రవక్త రాకకు ప్రార్థన చేసిరి. అతడు ప్రపంచమునకు దేవ ఏకత్వ బోధన అందించవలసి యుండెను. ఏకైక అల్లాహ్ ముందు మోకరిల్లేటట్లు చేయవలసి యుండెను. కాని దురదృష్టమేమనగా ముస్లిములలోని అధికులలో బాహ్య రూపంలో దైవ ఏకత్వ ప్రకటన కనిపించినను వందలాది అన్యారాధనలలో నిమగ్నమై వున్నారు. ఈ అన్యారాధనను అంతము చేయుటకు, దైవ ఏకత్వమును స్థాపించుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ మసీహ్, మహ్దీ గూర్చి భవిష్యవాణి చేసిరి. మరల అతడే ప్రపంచములో శాంతిని నెలకొల్పవలసి యుండెను. అతడే హృదయ విగ్రహాలను పగలగొట్టి, దైవ ఏకత్వమును ఏర్పాటు చేయవలసి యుండెను. దీనినే స్థాపించుటకు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అవతరించి యుండిరి. దైవ ఏకత్వమును స్థాపించుటయే వారి ఉద్దేశము కాగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అవతరణ ఉద్దేశము కూడ అదే గలదు. హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం దైవ ఏకత్వ స్థాపనకు, ఖానా కాబా ఉద్దేశాలను పూర్తి చేయుటకు, శాంతి, భద్రతలను వ్యాపించుటకు, తన సంతానములో ఒక సర్వోన్నత ప్రవక్త అవతరించుటకు ప్రార్థన చేసిరి. ఆ ప్రార్థన అల్లాహ్ ఆస్థానములో ఆమోదించబడెను. ఆ సర్వోన్నత ప్రవక్త అవతరించి విగ్రహాల ముందు మోకరిల్లే వారిని ఒక్క దేవుని ముందు మోకరిల్లేటట్లు చేసెను. తరతరాల శత్రుత్వము కలిగి వున్న వారిని శాంతిదూతలుగా మార్చెను. ఆ సర్వోన్నత ప్రవక్త కూడ తన ఉద్దేశాలను ప్రళయ దినము వరకు కొనసాగించుటకు ఒక నిజమైన సేవకుని గూర్చి ప్రార్థన చేసెను. అతనిని ఎంతో ప్రేమతో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం 'మన మహ్దీ' అని సంబోధించెను. కనుక ఆ నిజమైన సేవకుడు వచ్చెను. ఇస్లాం కోల్పోయిన గౌరవమును పునఃస్థాపించుటకు అల్లాహ్ అతనిని పంపెను. ఏ మతమును వారి కాలములో శిథిల భవనముగా పోల్చిరో దానిని వారు నూతన పునాదులపై నిలిపిరి. అల్లాహ్ వారికి దైవవాణి ద్వారా ఇట్లు తెలిపెను. 'ఓ ఇబ్రాహీమ్ నీ పై శాంతి కలుగు గాక!. మేము నిన్ను స్వచ్ఛమైన మిత్రుత్వముతో ఎన్నుకొంటిమి. అల్లాహ్ నీ పనులన్నిటిని చక్కదిద్దును. నీ కోరికలన్నిటిని నీ కొరకు పూర్తి చేయును. నా ఏకత్వము, నా వ్యక్తిగతము వల్లనే నీవు కూడ గలవు".

దైవ ఏకత్వ స్థాపన కొరకు ఖానా కాబాను హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) నిర్మించినందున వారికి లభించిన స్థాయి ఈ కాలములో ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన సేవకుడే పొందెను. దైవ ఏకత్వ స్థాపనకు గల వారి చింతన, దైవ ఏకత్వ స్థాపన కొరకు వారి కార్యము అల్లాహ్ ఆస్థానములో ఎంతగా ఆమోదించబడెననగా అల్లాహ్ వారిని ఇబ్రాహీమ్ అని సంబోధించి, వారికి సలాం అందించెను. మరొక దైవవాణిలో ఇట్లు తెలిపెను. دَوْحَۃُ اِسْمَاعِیْلَ అనగా ఇస్మాయీల్ వృక్షము. ఎంతో గొప్ప, వ్యాపించు వృక్షమును 'దౌహ' అందురు. అల్లాహ్ నాటిన ఈ వృక్షము హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం ప్రార్థనతో నాటబడెను. ఇది మొత్తము ప్రపంచమును తన నీడలో తీసుకొని వారికి శాంతి, భద్రతలు సమకూర్చవలసి యుండెను. సమకూర్చెను కూడ. అనగా అవతరించిన ఆ సర్వోన్నత ప్రవక్త అంతము కాలేదు. అల్లాహ్ తన వాగ్దానముల ప్రకారము ఆ వృక్షపు పునాదులలో నుండి మరో వృక్షము వెలువడెను. అది తన లక్షణము మేరకు శాంతి, భద్రతల నీడను అందించవలసి యుండెను. దైవ ఏకత్వ ఫలములతో ప్రపంచమునకు ప్రయోజనము కల్గించవలసి యుండెను. మౌల్వీలు ఇప్పుడు ఎంత అరచినా, అహ్మద్ (అ) ను ముహమ్మద్ (స.అ.స)తో విడదీయుటకు ప్రయత్నించినా, వ్యతిరేకులు గత 125 సం॥ల నుండి అల్లరి చేయడము, అపఖ్యాతి కంటే ఎక్కువ ఇంకేమి సాధించిరి? వాస్తవానికి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికుని ద్వారా ఆ వృక్షమును అల్లాహ్ స్వహస్తముతో నాటెను. దాని శాఖలు ప్రపంచపు ప్రతి కోణములో వ్యాపించుచున్నవి. వ్యతిరేక గాలిదుమారము వీసినప్పుడు ఈ వృక్షపు ఆకులను కొంచెం కదిలించును. కాని నష్టము కల్గించలేవు. ఇప్పుడు కూడ ఈ ఉలమాల, వీరి వెనుక నడిచే వారి కనులు తెరుచుకోవా ?

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి.

"అల్లాహ్ ప్రతి మైదానములో మాకు విజయము అందించెను. శత్రువులు అవమానపాలైరి. అవిశ్వాస నిర్ణయములు వెలువడించిరి, హత్యా వాజ్యములు వేయించిరి. మమ్ములను నాశనము చేయుటకు ఏ అవకాశమును వీడలేదు. కాని ఎవడైనా అల్లాహ్‌తో యుద్ధము చేయవచ్చునా ? మా ప్రగతికి స్వయముగా వ్యతిరేకులే కారకులైరి. అనేకులు వారి పత్రికల ద్వారానే వార్త తెలుసుకొని బైఅత్ చేసిరి."

"నేను నీ వెంట వున్నాను, ఆకాశ సైన్యము నీ వెంట వున్నదని నాకు సంతృప్తి కలిగించని రాత్రి నాపై తక్కువాగనే నుండెను. పవిత్రులు మృతి చెందిన తర్వాత అల్లాహ్‌ను చూచెదరు. కాని అతని నోటి ప్రమాణముగా నేనిప్పుడే అతన్ని చూస్తున్నాను. ప్రపంచము నన్ను గుర్తించదు. కాని నన్ను పంపిన వాడు నన్ను గుర్తించును. నా నాశనమును ఆశించుట వారి తప్పిదమే, పూర్తిగా దురదృష్టము. నిజమైన యజమాని స్వహస్తములతో నాటబడిన వృక్షమును నేను."

*(మల్ఫూజాత్ సంపుటి 2 పుట 501)*

అల్లాహ్ నాటిన వృక్షముకు నష్టము కల్గించుట ఎవరి తరం కాదనుటలో అనుమానము లేదు. ఎందుకనగా అల్లాహ్ ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో చేసిన వాగ్దానముల ప్రకారము ఆ నిజమైన ప్రేమికుని ద్వారనే అల్లాహ్ ఏకత్వము, ఇస్లాం నిజమైన బోధన వ్యాపించి, స్థాపించవలసి యుండెను. తమ ప్రాణము, ధనము, సమయము, గౌరవము అనుక్షణం ఎప్పుడు ఏ వస్తువు అవసరమున్నను అది సమర్పించుటకు మనము సిద్ధముండుటకు ప్రతి బలిదానపు పండుగ మనలను సంసిద్ధము చేయవలెను.

ఇక్కడ నేను మరో విషయము వైపు మీ దృష్టి మరల్చదలచితిని. ప్రతి వ్యక్తి సామూహికంగా జమాఅత్ పరంగా త్యాగము సమర్పిస్తున్నాడు. పరస్పరము కూడ త్యాగమును వ్యక్తపరచవలెను. ప్రతి వ్యక్తి ఇతర వ్యక్తి కొరకు కూడ త్యాగమిచ్చుటకు దృష్టి సారించవలెను. ఈ భావము మన జమాఅత్‌లో అభివృద్ధి చెందినచో అనేక సమస్యలు వాటంతట అవే పరిష్కారమగును. అల్లాహ్ ఇందుకు మనందరిని అనుగ్రహించుగాక!

(ఆమీన్)

# జుమా ప్రసంగము

నేడు ప్రపంచ పరిస్థితులు చాలా వేగంగా క్షీణించుచున్నవి. కాని దురదృష్టకరమైన విషయమేమనగా పలు ముస్లిం వర్గములు ఇందుకు కారణమగుచున్నవి. ఇస్లాం శత్రుత్వ శక్తులు వారిని ఆవహించుటకు ప్రయత్నిస్తున్నాయని ముస్లిం దేశ నేతలు, వారి సహాయకులు అర్థం చేసుకోవడం లేదు. ఇస్లాం పేరున, జిహాద్ మాటున చేయుచున్న హింసలకు ఇస్లాం బోధనతో దూరపు సంబంధము కూడ లేదు. తమ పౌరులపై దౌర్జన్యము చేయుచున్న ప్రభుత్వములకు కూడ ఇస్లాం బోధనతో ఎలాంటి సంబంధము లేదు.

ఉగ్రవాద సంస్థలు ఈ పశ్చిమ దేశములలో అమాయకుల ప్రాణాలను తీస్తు హింసాత్మక, క్రూరమైన చర్యలు చేపట్టి ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్నారు. ఇస్లాంను అపనిందకు గురి చేయుటకు ఇస్లాం వ్యతిరేక శక్తులే వీరితో ఇటువంటి పనులు చేయించినను ఆశ్చర్యపడాల్సిన అవసరమేమి లేదు. వీరికి సహకరిస్తున్నట్లు, ఉగ్రవాదుల నుండి ప్రపంచమును కాపాడుచున్నట్లు నటిస్తు ఆయా దేశములలో తమ స్థావరాలను ఏర్పాటు చేసుకొనుటకు ఒక కారణమును చేజిక్కించు కొనుచున్నాయి.

ఒకవేళ ప్రపంచ హృదయములను గెలవదలచినచో, ఇస్లాంను ప్రపంచములో వ్యాపింప జేయదలచినచో అది కేవలం ఇస్లాం ధర్మము యొక్క అద్భుతమైన బోధనలవలనే సాధ్యమవుతుంది కాని ఉగ్రవాదము, స్వార్థపరులైన ఉలమాల విద్యతో మాత్రము కాదు. అల్లాహ్ తఆలా ఈ కాలపు ఇమామ్‌గా అవతరింప జేసినవారే మార్గదర్శనము చేయగలరు. న్యాయాన్ని స్థాపించుటకు పంపిన వారే న్యాయం చేయగలరు. న్యాయనిర్ణేతగా, సమన్వయ కర్తగా పంపబడిరి. ఈ కార్యమునకై అల్లాహ్ తాలా నియమితుల్ని చేసినవారే ఇస్లాం అందమైన బోధనలను అనుసరిస్తు, ఇతరులను అనుసరింప జేయును.

ఇది ప్రపంచ యుద్ధమును తలపించుచున్న ధార్మిక యుద్ధము కాదు, కేవలం స్వార్థపరుల యుద్ధమని పోప్ గారు చాలా మంచి అభిప్రాయమును వ్యక్తపర్చిరి. ఇది కేవలం స్వప్రయోజనాలు ఆశించేవారి యుద్ధము. ఎందుకనగా ఏ ధర్మము కూడ దౌర్జన్యము చేయమని బోధించదు.

కావున మనము స్వచ్ఛతతో అల్లాహ్ తాలా సన్నిదిలో మ్రోకరిల్లుచు, అతనినే సహాయమును అర్జించ వలెను. అతడే ఆపదలను, కష్టాలను దూరం చేయును, అతడే శత్రువులను నామరూపాలు లేకుండా నాశనం చేయును. జమాఅత్‌కు వ్యతిరేకంగా వ్యతిరేకులు ఉపయోగిస్తున్న ఆయుధాలను, దాడులను కూడ అతడే నిరుపయోగంగా, నిష్ప్రయోజనంగా చేయును.

**సయ్యద్నా అమీరుల్ మొమినీన్ హజ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్**
**క్రీ.శ. 29 జులై 2016 ( 29 వఫా 1395 హి.ష) తేదీన మస్జిద్ ఫజల్, లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهُ لَا شَرِيْكَ لَهُ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهُ وَرَسُوْلُهُ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ- بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعٰلَمِيْنَ. اَلرَّحْمٰنِ الرَّحِيْمِ. مٰلِكِ يَوْمِ الدِّيْنِ.
اِيَّاكَ نَعْبُدُ وَاِيَّاكَ نَسْتَعِيْنُ. اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ.
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ.

నేడు ప్రపంచ పరిస్థితులు చాలా వేగంగా క్షీణించుచున్నవి. కాని దురదృష్టకరమైన విషయమేమనగా పలు ముస్లిం వర్గములు ఇందుకు కారణమగుచున్నవి. ఇస్లాం శత్రుత్వ శక్తులు వారిని ఆవహించుటకు ప్రయత్నిస్తున్నాయని ముస్లిం దేశ నేతలు, వారి సహాయకులు అర్థం చేసుకోవడం లేదు. ఇస్లాం పేరున, జిహాద్ మాటున చేయుచున్న హింసలకు ఇస్లాం బోధనతో దూరపు సంబంధము కూడ లేదు. తమ పౌరులపై దౌర్జన్యము చేయుచున్న ప్రభుత్వములకు కూడ ఇస్లాం బోధనతో ఎలాంటి సంబంధము లేదు. వారు ఇస్లాం బోధనలకు విరుద్ధముగా కార్యకలాపాలను నిర్వహిస్తున్నారు. అమాయకులను మతమార్చుమని ఇస్లాంలో ఎక్కడ వ్రాసి ఉన్నది. ఉగ్రవాదులు ఇస్లాం పేరున ముస్లిమేతరులను హతమార్చుడమే గాకుండ, అంత కంటే ఎక్కువగా తమ జాతికి చెందిన ముస్లిములను కూడ హతమార్చుచున్నారు. ఇందులో అమాయకులున్నారు, పిల్లలు, వృద్ధులు, స్త్రీలు కూడ అనగా అందరున్నారు. ముస్లిం దేశముల శక్తి దిన దినము క్షీణించిపోవుచున్నది. ఇదే విషయమును అనగా ముస్లిం ప్రభుత్వములు శక్తివంతం కాకూడదని, ఆర్థికపరంగా, వాణిజ్య పరంగా అభివృద్ధి చెందకూడదని ఇస్లాం వ్యతిరేక శక్తులు కోరుచున్నవి.

ముస్లిం దేశ నేతలు, వారి సహాయకులు ఇస్లాం బోధనను అర్థం చేసుకోవడం లేదు, చేసుకొనుటకు సిద్ధముగా కూడ లేరు. అల్లాహ్ తఆలా పంపించిన ఇమామ్, సంస్కర్త ఉపదేశములను వినుటను కూడ వారు తిరస్కరించుచున్నారు. అల్లాహ్ తఆలా స్వయముగా తన వాగ్దానము ప్రకారము, ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణిల ప్రకారము ఈ కాలములో ఇస్లాం నిజమైన బోధనలను ప్రపంచములో జారీ చేయుటకు వారిని పంపెను. కాని వారి తిరస్కారపు ఫలితముగా శాంతి, న్యాయమును స్థాపించు అతి పెద్ద దావా గల ఇస్లాం ధర్మము, ముస్లిం ప్రభుత్వములను శాంతి, న్యాయమును స్థాపించాలని, ఇదే ఇస్లాం ప్రభుత్వముల అతి పెద్ద బాధ్యత అని తెలిపినను వారే శాంతి, న్యాయమును బద్ధలు చేయుటను నేడు మనము చూస్తున్నాము.

అశాంతి చెలరేగుచున్న ప్రతి ముస్లిం దేశములో, స్వార్థపరులు దీనితో స్వలాభము పొందుచున్నారు, ఇందుకు గల కారణం, ప్రభుత్వములు ప్రజల మేలు, శ్రేయస్సు కొరకు పని చేసే బదులు తమ లాభములకు ప్రాధాన్యత నిచ్చుచున్నవి. ముస్లిములను ముస్లిములే హతమార్చుచున్నారు. నేతలలో సహన శీలత లేదు.

తుర్కీలో కొద్ది రోజుల క్రితం తిరుగుబాటు జరిగినది. నిస్సందేహంగా ఈ తిరుగుబాటు ఇస్లాం బోధనానుసారము Justified కాదు. కాని దీని ఫలితముగా ప్రభుత్వము చేపట్టిన చర్యలు లేదా చేపడుచున్న చర్యలు హింసాత్మకమైనవి. కుట్రలో భాగస్వాములు కాకున్నను రాజకీయంగా ప్రభుత్వమునకు వ్యతిరేకంగా యున్న వారందరిపైన చర్యలు చేపట్టినది. దీని దుష్ఫలితాలు త్వరలో లేదా కొంత కాలం తరువాతనైన తప్పకుండా బహిర్గతమగును. హింసాత్మక చర్యలు కొనసాగినచో మరల తిరుగుబాటు ప్రారంభమగును. ఒకవేళ తిరుగుబాటు ప్రారంభమైనచో ఇస్లాం వ్యతిరేక శక్తులు వారిని రెచ్చగొట్టెదరు. తద్వారా తమ ప్రయోజనాలను పొందెదరు. పెద్ద పెద్ద దేశాలు వారికి ఆయుధాలను సరఫరా చేస్తు ఇరు పక్షాల వారిపట్ల సానుభూతి చూపించెదరు. ఇరాక్, లిబియ, సిరియ వంటి మొ॥ దేశాలలో జరిగినదంతయు చూసినా కూడ ముస్లిం నేతలకు అర్థము కావడం లేదు. ఒకవేళ పవిత్ర ఖుర్ఆన్ బోధనానుసారం ఆచరించకున్నను, ముస్లిముల జీవనం జీవించకున్నను చివరికి ఒక సాధారణ మానవునిగానైన ఆలోచించి చర్యలు చేపట్టాలని వివేకము కోరును. ముస్లిం దేశాలలో నెలకొన్న అశాంతి వలన, పరస్పర విభేదాల వలన ఏవరికి ప్రయోజనం చేకూరుచున్నదని ఒక్కసారైనను ఆలోచించ వలసినది. కనుక ఈ ముస్లిం దేశముల కొరకు ఈ రోజులలో అధికంగా దుఆలు చేయవలసిన అవసరం గలదు. అల్లాహ్ తఆలా వీరికి తెలివిని ప్రసాధించుగాక!

ఉగ్రవాద సంస్థలు ఈ పశ్చిమ దేశములలో అమాయకుల ప్రాణాలను తీస్తు హింసాత్మక, క్రూరమైన చర్యలు చేపట్టి ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్నారు. ఇస్లాంను అపనిందకు గురి చేయుటకు ఇస్లాం వ్యతిరేక శక్తులే వీరితో ఇటువంటి పనులు చేయించినను ఆశ్చర్యపడాల్సిన అవసరమేమి లేదు. వీరికి సహకరిస్తున్నట్లు, ఉగ్రవాదుల

నుండి ప్రపంచమును కాపాడుచున్నట్లు నటిస్తు ఆయా దేశములలో తమ స్థావారలను ఏర్పాటు చేసుకొనుటకు ఒక కారణమును చేజిక్కించు కొనుచున్నాయి.

ఒకవేళ నిజమైన ఇస్లాం బోధనల అవగాహన వారికి ఉన్నచో అమాయకులను హతమార్చడం, విమానాశ్రయములలో, రేల్వే స్టేషన్లలో ప్రయాణికులైన పిల్లలు, స్త్రీలు, వృద్ధులను హతమార్చడం, చర్చిలలో చొరబడి ప్రజలను, పాద్రీలను హతమార్చడం ఇస్లాం బోధన కాదని వారికి తెలిసియుండెడిది. హతమార్చుటను కొంత సమయం కొరకు వీడి చూడుము. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యుద్ధములో సైన్యమును పంపునప్పుడు ఇట్లు ఆదేశించేవారు. స్త్రీలను, పిల్లలను, వృద్ధులను, పాద్రీలను, సన్యాసులను హత్య చేయకుము. ఆయుధము పట్టని, లేదా ఏదో ఒక రకంగా ముస్లిములకు వ్యతిరేకంగా యుద్ధములో పాల్గొనని వ్యక్తికి ఎలాంటి నష్టము కలిగించకుము.

(సేకరణ: అల్ మ ఆజుముల్ అవ్సత్ లిత్త్రిబ్రాని, సంపుటి3, పుట 154. మన్ అల్మహు అలైయ్యా హదీస్ 4162, దారుల్ ఫికర్ అల్దన్ 1999) ( సేకరణ: షరుల్ మానిల్ ఆసారి సంపుటి2, పుట 126. కితాబ్ సిర్ బాబ్ షేకుల్ కబీర్, అల్ యక్తులు,ఫీ దారుల్ హర్బి,అం, లా హదీస్ 5067, ప్రచురణ మక్తబా రహ్మానియా ఉర్దు బాజార్ లాహౌర్)

(నేడు వీరు చేయుచున్న పనులు) పవిత్ర ఖుర్ఆన్ మరియు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం బోధనలకు అనుగుణంగా లేవు. చివరికి వారి (స) లేదా వారి ఖులఫాయె రాషిదీన్, వారి సహాబా రిజ్వానుల్లాహ్ అలైహిమ్ కార్యములతో కూడ నిరూపితం కావు. అల్లాహ్ తఆలా మన ధర్మమునకు ఇస్లాం అని నామకరణం చేసెను. ఈ నామమే ఉగ్రవాదమును, కఠినత్వమును, దౌర్జన్యములను రద్దు చేస్తు, శాంతి, సంధి, భద్రతల సందేశమిచ్చుచున్నది. శాంతియతంగా ఉంటు, శాంతిని చేకూర్చుటయే ఇస్లాం యొక్క అర్ధము.

అల్లాహ్ తఆలా పవిత్ర ఖుర్ఆన్‌లో ఇట్లనెను. وَاللّٰهُ يَدْعُوْٓا اِلٰى دَارِ السَّلٰمِ (యూనుస్:26) అనగా అల్లాహ్ తఆలా భద్రత, శాంతి గృహము వైపు పిలుచును. ఒక నిజమైన ముస్లిం నమాజ్ చదివినప్పుడు అల్లాహ్ తఆలా కరుణ, అతని శుభమును యాచించును. కాని ఈ దుర్మార్గులు ఖుర్ఆన్‌ను విశ్వసించరు, ఖుర్ఆన్ ఆదేశాలను ఆచరించరు. నమాజ్‌ను సల్పరు. వీరు తమకంటు ఒక నూతన ధర్మమును, ధర్మశాస్త్రమును ఏర్పాటు చేసుకొనిరి. మొత్తానికి ఒక ముస్లిం నమాజ్ సల్పునప్పుడు, శుభములను యాచించినప్పుడు అల్లరి, గర్వము, నేరములు, పాపముల నుండి దూరముండును. నమాజ్ పాపము, అయిష్టమైన పనుల నుండి నిలువరించునని అల్లాహ్ తఆలా తెలిపెను. సలాంను జారీ చేయుమని, శాంతిని వ్యాపింపజేయుమని ఇస్లాం సూచించును. సలాంను కేవలం ముస్లిముల వరకు మాత్రమే పరిమితం చేయకుము. నేడు పాకిస్తాన్ ప్రభుత్వం ముల్లాల ప్రభావనకు లోనై సలాంను కూడ కబ్జా చేసుకున్నది. లేదా కేవలం ముసల్మానులు కాకుండా మరెవ్వరు సలాం చేయకూడదని మోనోపొలైజ్ చేసుకున్నది. అహ్మదియులు సలాం చేయకూడదు. ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో కుల మతాలకతీతంగా అందరికి సలాం అందించబడేది.

( సేకరణ: సహీ బుఖారి, కితాబుల్ ఇమాన్, బాబ్ అత్తాఆము మినల్ ఇస్లామి,హదీస్ సంఖ్య 12)

శాంతిని నెలకొల్పుటకు ఇస్లాం ఈ సుందర విధానాలను సంక్షిప్తంగా నేను మీ ముందు వివరించాను. వివరాల్లోకి వెళ్ళండి, మరే ఆదేశమునైన పరిశీలించండి. వాటన్నింటి ద్వారా ఇస్లాం కేవలం శాంతి, సామరస్యతలు గల ధర్మమని మాత్రమే నిరూపితమవుతుంది.

ఒకవేళ ప్రపంచ హృదయములను గెలవదలచినచో, ఇస్లాంను ప్రపంచములో వ్యాపింప జేయదలచినచో అది కేవలం ఇస్లాం ధర్మము యొక్క అద్భుతమైన బోధనలవలనే సాధ్యమవుతుంది కాని ఉగ్రవాదము, స్వార్ధపరులైన ఉలమాల విద్యతో మాత్రము కాదు. అల్లాహ్ తఆలా ఈ కాలపు ఇమామ్‌గా అవతరింప జేసినవారే మార్గదర్శనము చేయగలరు. న్యాయాన్ని స్థాపించుటకు పంపిన వారే న్యాయం చేయగలరు. న్యాయనిర్ణేతగా, సమన్వయ కర్తగా పంపబడిరి. ఈ కార్యమునకై అల్లాహ్ తాలా నియమితుల్ని చేసినవారే ఇస్లాం అందమైన బోధనలను అనుసరిస్తు, ఇతరులను అనుసరింప జేయును.

వర్తనమాన కాలపు యుగపురుషుడు, హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాంను విశ్వసించి, ఆయా దౌర్జన్యముల నుండి దూరం ఉంటున్నందున అహ్మదీయులమైన మనము చాలా అదృష్టవంతులం. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఒక చోట ఇట్లనిరి.

"ఇస్లాం తన విద్యను రెండు భాగములుగా చేసెను. ఒకటి అల్లాహ్ హక్కులు. రెండవది ప్రాణుల హక్కులు. అల్లాహ్ హక్కు ఏమనగా అతన్ని విధేయతార్హునిగా భావించవలెను. ప్రాణుల హక్కు ఏమనగా అల్లాహ్ తఆలా ప్రాణులతో సానుభూతిగా వ్యవహరించుము. ధర్మము వేరే అయినందున ఒకరిని బాధకు గురి చేయడం మంచి పద్ధతి కాదు. సానుభూతి, సత్ప్రవర్తన వేరు విషయములు. ధర్మము, వ్యతిరేకత వేరు విషయములు. జిహాద్‌ను తప్పుగా అర్ధము చేసుకొని, తప్పుడు మార్గములో పయనించే ముసల్మాన్ వర్గీయులు వ్యతిరేకుల ధనమును దోచుకోవడంను కూడ సబబేనని భావించిరి"

మరల ఇలా తెల్పిరి: " నా సంపదను కూడ దోచుకొమ్మని నా గూర్చి కూడ వారు ఫత్వాలు జారిచేసిరి" ( అహ్మదీయులను గూర్చి అహ్మదియేతర ముస్లిం ఉలమాలు నేడు కూడ ఇలాంటి ఫత్వాలు జారి చేస్తున్నారు, కావున అహ్మదీయుల లేదా నా అనగా మసీహ్ మౌవూద్ (అ) సంపదను దోచుకొమ్మని ఫత్వా జారి చేసినట్లు వారు తెల్పు చున్నారు.) అంతేగాకుండా వారి భార్యలపై బలత్కారము కూడ చేయవచ్చునని ఫత్వాలు జారి చేయుచున్నారు. వాస్తవానికి ఇస్లాంలో ఇలాంటి అపవిత్ర బోధనలు లేవు. ఇస్లాం కేవలం ఒక స్వచ్ఛమైన, పవిత్రమైన ధర్మము. ఇస్లాం ఉదాహరణను మనము ఈ విధముగా కూడ ఇవ్వవచ్చును. ఏ విధముగానైతే ఒక తండ్రి తన పితృత్వపు హక్కును కోరుకొనునో, ఆదే విధముగా తన సంతానంలో కూడ పరస్పరం సానుభూతి ఉండవలెనని కోరుకొనును గాని ఒకరు మరొకరిని హతమార్చుకోవడంను అతడు ఏనాడు కోరుకోడు. ఇస్లాం కూడ ఎక్కడైతే అల్లాహ్ తాలాకు సాటిని కల్పించకుమని ఆదేశించు చున్నదో అచటనే మానవులందరు ఐకమత్యంగా , సగర్వముగా జీవించవలెనని కోరుకుంటుంది".

(లెక్చర్ లుధియాన, రుహాని ఖజాయిన్. సంపుటి 20, పుట 281)

ఈ బోధనలను అనుసరించుచు, దేవుని హక్కులను మరియు అతని దాసుల హక్కులను నెరవేర్చుచు మాత్రమే ముసల్మానులు ఇస్లాం యొక్క ఘనతను, ప్రతిష్ఠతలను ప్రపంచములో మరల స్థాపించగలరు. కులమతాలకతీతంగా మానవులలో ఆప్యాయత, ప్రేమానురాగమును కల్పించుటకు ప్రయత్నించుము. హింసతో అమాయకులను హతమార్చే బదులు ఇస్లాం యొక్క శాంతి, సామరస్యం, ప్రేమానురాగాలను ఆయుధంగా మలుచుకొని వారి హృదయములను ప్రభావితం జేసి అల్లాహ్ తఆలా, అతని ప్రవక్త పాదముల వద్ద పడవేయుము. ఆత్మాహుతి దాడులకు లేదా దౌర్జన్యంనకు పాల్పడుచు అల్లాహ్ ఆగ్రహంనకు గురి అయ్యే బదులు, అతని ప్రేమ, ఆప్యాయతలను పొందుటకు ప్రయత్నించుము. ఇస్లాం ఒడిని కేవలం తండ్రి యొక్క దయా, కరుణల నీడగా మలుచుము కాని, తమ దుశ్చర్యలతో ఇస్లాం వ్యతిరేకులకు, ఇస్లాంపై దాడులు చేయువారికి మిక్కిలి అవకాశంను కల్పించకుము. ఒకవేళ వీరు తమలో మార్పు కల్గించుకోకుండా కేవలం ప్రపంచ ఎత్తుగడలతో, శక్తి వంచనలతో ప్రపంచములో ఇస్లాంను వ్యాపింపజేయుదమని తలచినచో అది సాధ్యము కాదని వారు గుర్తుంచుకోవాలి.

దుర్మార్గులు ఇస్లాం నామముపై చేయుచున్న ప్రతి దాడిని మనము గతము కంటే ఎక్కువ సమర్ధతతో ఎదుర్కొవాలని అహ్మదీయులమైన మనము గుర్తుంచుకోవలెను. అంతేగాకా గతంలో కన్న అధికంగా మనము మన బాధ్యతలను నిర్వర్తించుట వైపు శ్రద్ధ చూపవలెను. ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్న ప్రతి చర్య తరువాత నా దృష్టిలో ఇస్లాం ధర్మ పునాది శాంతి, సంధిపై గలదని మనము ప్రపంచమునకు తెలుపవలెను. ఇస్లాంను అనుసరించే వారిలో ఎవరైనా శాంతి, భద్రతకు విఘాతం కలిగించే ఏదైన చర్యకు పాల్పడినచో అది ఆ వ్యక్తి లేదా వర్గము వారు తమ స్వలాభమును పొందుటకు తలపెట్టిన చర్య అని, ఆ చర్యకు ఇస్లాం బోధనలకు ఎలాంటి సంబంధము లేదని, ఇవన్నియు అక్రమమైనవని, ఇస్లాం బోధనలు కాకుండా ఇలా వ్యవహరించు వారే ఈ చర్యలకు బాధ్యులని మనలో ప్రతి ఒక్కరు ప్రపంచానికి చాటి చెప్పాలి.

అల్లాహ్ యొక్క అనుగ్రహం వలనే నేడు అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ ఈ విషయమునే ప్రపంచీకులకు తెలియజేయుటకై శత విధాలుగా ప్రయత్నిస్తుంది. అల్లాహ్ అనుగ్రహం వలన మీడియా ద్వార కూడ ఈ విషయమును వ్యాపింపజేయగా చాలా మంచి ప్రభావం బహిర్గతమవుచున్నది. ఫ్రాన్స్‌లో హతుడైన ఒక ఫాద్రిని గూర్చి ఇచటి విలేకరులు ఈ ఘటనను పరిశీలించినచో ప్రపంచములో ధార్మిక యుద్ధము ప్రారంభమైనదని, వాస్తవానికి ఇది ధర్మ యుద్ధము కాదని, కేవలం ధర్మము ముసుగులో కొందరు స్వార్ధపరులు, స్తోత్ర పాఠకులు (సైకోలు) చేయుచున్న ఆగాడాలని తమ పత్రికలలో స్వయంగా వ్రాసిరి.

ఇది ప్రపంచ యుద్ధమును తలపించుచున్న ధార్మిక యుద్ధము కాదు, కేవలం స్వార్థపరుల యుద్ధమని పోప్ గారు చాలా మంచి అభిప్రాయమును వ్యక్తపర్చిరి. ఇది కేవలం స్వప్రయోజనాలు ఆశించేవారి యుద్ధము. ఎందుకనగా ఏ ధర్మము కూడ దౌర్జన్యము చేయమని బోధించదు. ఇప్పటి వరకు బయటివారే తమవారిని నియంత్రించుకుంటు వచ్చారు. కాని ఒకవేళ ఈ దౌర్జన్యం హద్దు మీరినచో తిరుగుబాటు ప్రారంభమగును. ఇందు మూలంగానే మన ఇస్లాం యొక్క శాంతి సందేశమును ప్రపంచ నలు మూలలకు విస్తరింపజేయు బాధ్యత మనపై పూర్వం కన్న అధికమైనది.

మొత్తానికి ఒక వర్గం వారు ఈ విధముగా ఉండగా, మరో వర్గం వారు మాత్రం మన సందేశము చేరుకున్నను ఆ సందేశము నుండి వ్యతిరేక అర్ధమును సేకరించుటకు ప్రయత్నిస్తున్నారు. ఇస్లాం నుండి భ్రష్టత్వంను స్వీకరించిన ఒక వ్యక్తి నన్ను ఆధారం చేసుకొని, నా ఫోటోను ప్రచురిస్తు, ఇస్లాం శాంతి ప్రదమైన ధర్మము మరియు హజ్రత్ ముహమ్మద్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం గారు దౌర్జన్యమును, మారణ కాండను ఖండించారని ట్విట్ చేసినట్లు, అంతటితో ఆగకుండా పై అంశంను ట్విట్ చేస్తు తన వ్యక్తిగతంగా వ్యంగంగా ఈ ఆదేశము స్త్రీలకు, ఇస్లాంను వీడిన వారికి, మార్గ భ్రష్టత్వం స్వీకరించిన వారికి, ఫలాన వారికి, ఫలాన వారికి వర్తించదని అధికంగా వ్రాసినట్లు ఒక మిత్రుడు నాకు లేఖ వ్రాసెను. ఇస్లాం యొక్క శాంతి ప్రదమైన సందేశమును అహ్మదియ్య జమాఅత్ ప్రపంచమునకు చేరవేయగా ప్రజలలో వెలువడే సద్భావన ప్రభావంను చూసి సహించలేక ఆ ప్రభావంను రూపుమాపుటకు ప్రయత్నించు వారు కూడ ప్రపంచములో ఉన్నారు. అందుకు వారు నేడు ట్విట్ మరియు ఫేస్‌బుక్ మొ॥ మాధ్యమాలను వేదికగా చేసుకొని కొన్ని వేల మందికి, లక్షల మందికి ఇలాంటి చెడు అభిప్రాయాలను పోస్ట్ చేస్తుంటారు. కావున ఇలాంటి వారిపైన కూడ దృష్టి పెట్టి వారికి సరైన సమాధానములు ఇవ్వవలసిన బాధ్యత కూడ మనపైనే గలదు.

ప్రపంచమునకు ఇస్లాం నిజమైన బోధనలను అందించే మహోత్తర కార్యక్రమము ఇంకా ఎంతో గలదు. ఒక రకంగా జమాఅత్ ద్వారా ప్రపంచమునకు ఇస్లాం పరిచయం చాలా వరకు అందినది. కాని సంతృప్తినిచ్చు నంతగా ఈ కార్యక్రమము జరిగినదని మనము చెప్పుకోలేము. ముస్లిమేతరుల నుండి ఇస్లాంకు, అహ్మదీయేతరుల నుండి అహ్మదీయులకు వ్యతిరేకత ఎదురవుచున్న ఈ కాలములో మన కార్యనిర్వాహనకై మనము వివేకముతో, ప్రణాళిక బద్ధముగా ఎంతగానో శ్రమించవలసిన అవసరమున్నది. నిస్సందేహముగా ఇస్లాం ప్రపంచములో వ్యాప్తి చెందు ధర్మమే. ఇన్ షా అల్లాహ్. ఇస్లాం ద్వితీయ ప్రచారము ఇక అహ్మదియ్యత్ ద్వారా జరుగునను విషయములో కూడ సందేహం లేదు. ఇన్ షా అల్లాహ్. అల్లాహ్ తఆలా దీనిని నిర్ణయించియున్నాడు. మనము మన జీవితములో ఈ అభివృద్ధి దృశ్యములను తిలకించు భాగ్యమును ప్రసాధించమని, మన లోపములు, తప్పిదములు ఈ అభివృద్ధిని మనతో దూరము చేయకూడదని మనము దుఆ చేయవలెను. తమ వంతు ప్రయత్నము చేయవలెను. అల్లాహ్ తఆలా శుభములను ఆకర్షించుటకు మనము క్షమాపణలు వేడుకొనుచు, మన వంతుగా శ్రమిస్తు, ప్రయత్నించవలసిన అవసరము కూడ గలదు. నేను తెల్పినట్లు ఇస్లాం వ్యతిరేక శక్తులు తెలియకుండా మనకు వ్యతిరేకంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్నవి. స్వార్థపరులైన ఉలమాల అనుచరులు కూడ మనకు వ్యతిరేకంగా యున్నారు. కాని మనము భయములన్నింటిని పారద్రోలి, హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం కార్యమును పూర్తి చేయుటకు ప్రయత్నించవలెను.

కొందరు జర్నలిస్టులు, పత్రికా విలేకరులు నేను పర్యటిస్తున్నప్పుడు, యూరప్‌లో ఉన్నప్పుడు సాధరణంగా ఈ అంశంపైనే ప్రశ్నిస్తు ఉంటారు. ఈ సారి నేను స్వీడన్ పర్యటనలో ఉండగా ఒక జర్నలిస్టు హింసవాదుల నుండి మీకు వ్యతిరేకత ఉన్నాకూడ, మీ ప్రాణాలకు ప్రమాదం పోంచి ఉన్నకూడ మీరు మీ కార్యచరణను ఎలా కొనసాగించెదరు? అని నన్ను ప్రశ్నించెను. అందుకు ఇది వాస్తవమే, వారి నుండి మాకు, మా జమాఅత్ సభ్యులకు ప్రమాదం ఉన్నది. కాని ఈ ప్రమాదం మా కార్యచరణలో అడ్డుగా నిలువదని నేను అతనికి సమాధానం ఇచ్చినాను. అంతేగాకుండా ప్రమాదం అన్నిచోట్ల అందరికి ఉన్నది. అందులో అహ్మదీయులు, అహ్మదీయేతరులు అందరు ఉన్నారు. నీవు కూడ ప్రమాదంలో ఉన్నావని అతనికి వివరించితిని. ఈ స్వార్థపరుల ధ్యేయం కొరకు సహకరించని వారందరు, లేదా వారి నిర్ణయాలకు సమ్మతి తెలుపని వారందరి ప్రాణాలు ప్రమాదంలో ఉన్నవి. కాని అహ్మదీయులకు మతతత్వ శక్తుల నుండి, ఇస్లాం వ్యతిరేకుల నుండి ఇరువురి నుండి ప్రమాదం పోంచి యున్నది. అయిన కూడ ఒక విశ్వాసి ఇలాంటి ప్రమాదాలకు భయమునొందదు. వారు తమ విశ్వాసంపైనే స్థిరంగా ఉందురు. అహ్మదీయులు కూడ వారి వారి విశ్వాసంపై పటిష్ఠంగా ఉందురు. ఇన్షా అల్లాహ్ తాలా.

నేడు ప్రపంచ స్థితిగతుల దృష్ట్యా ప్రతి అహ్మదీ దుష్కార్యములన్నింటి నుండి దూరముండుటకు, జమాఅత్ పరంగా కూడ అన్ని చోట్ల జమాఅత్ దుష్టుల దుష్టత్వము నుండి దూరముండుటకు మనము దుఆలు, దానముల వైపు దృష్టి సారించవలెను. నేను చెప్పినట్లు ఈ రోజులలో స్థితులు దిన దినము క్షిణించుచున్నవి. ఇస్లాంను అపనిందకు గురిచేయుచున్న, ఇస్లాం పేరున హింసకు పాల్పడి అల్లాహ్ తఆలా ధర్మమును నిందారోపణకు గురి చేయుచున్న దుష్టుల దుష్టత్వమును అల్లాహ్ తఆలా వారి పైనే పడవేయు గాక! అల్లాహ్ తఆలా వారిని త్వరగా శిక్షించుగాక! ఆపదలన్నింటిని, కష్టములన్నింటిని దూరము చేయుగాక!

ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం దుఆల వైపు దృష్టి కల్గించుచు ఒక సందర్భమున ఇట్లనిరి. దుఆ ద్వారము ఎవరి కొరకు తెరవబడినదో అతని కొరకు కరుణ ద్వారములు తెరవబడినవి. అల్లాహ్ తఆలాతో యాచించు విషయములలో అన్నిటికంటే ఎక్కువ ఇష్టమైనది భద్రతను యాచించుట. అతని భద్రతలో వచ్చుట అతనికి ఇష్టము. అనంతరం రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఇప్పటికే వచ్చిన ఆపద, మరియు రాబోవు ఆపద విషయములో దుఆ ఎక్కువ లాభము కలిగించును. ఓ దైవ దాసులారా! మీరు దుఆ చేయుట అనివార్యము.

(సునసుత్తిర్మిజి, అబువాబు ద్దావత్, హదీస్ 3548)

మరో సందర్భమున వారిట్లనిరి. అల్లాహ్ దృష్టిలో దుఆ కంటే ఎక్కువ గౌరవమైనది మరొకటి లేదు.

(సునసుత్తిర్మిజి, అబువాబు ద్దావత్, బాబ్ మా జాఆ ఫి ఫజులుద్దుఆ హదీస్ నెం 3370)

మరల దానముల గురించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇట్లనిరి. ఆపదలు, అగ్ని నుండి రక్షింపబడుటకు దానములు చేయుము.

(సేకరణ: కంజులుల్ అమాల్ సంపుటి5, పుట 148, కితాబుజ్జకాత్ బాబ్ ఫిస్సకాఅ వ స్సదఖతి హదీస్ 15978,15975. దారుల్ కుతుబుల్ ఇల్మియ్యతి, బైరూత్, లిబ్‌నాన్ 2004)

అంతేగాకుండా దానము చేయుట ప్రతి ముస్లిం కర్తవ్యమని కూడ ప్రవక్త హజ్రత్ ముమమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెల్పిరి. తమ వద్ద ఏమి లేనప్పుడు ఏమి చేయవలెనని ఒక అనుచరుడు ప్రశ్నించగా, విదితమైన ఆదేశాలను పాటింపుము. ఇస్లాం యొక్క ఆదేశాలపై ఆచరించవలెను. సత్కార్యములను కొనసాగించ వలెను. దుష్కార్యముల నుండి దూరముండ వలెను. దీనినే అతని నుండి దానముగా స్వీకరించబడునని వారు (స) సమాధానం ఇచ్చిరి.

(సహీ బుఖారి, కితాబుల్ అదబ్, బాబ్ కుల్లు మ ఆరూఫున్ సదకతున్. హదీస్ 6022)

కాని ఈ హదీసు ద్వార దానములు చేయువారు మేము దానములు చేయుచున్నాము కావున మేము విదితమైన ఆదేశాలను పాటించకున్నను, దుష్కార్యముల నుండి దూరముండ కున్నను ఏం పర్వాలేదని భావించ కూడదు. వాటన్నింటికి బదులుగా మేము దానములు చేయుచున్నాము కదా అని ఆలోచించినచో అది సరి కాదు. ఇది కేవలం అల్లాహ్ దాసులపై అతని దయానుగ్రహములే తప్ప మరొకటి కాదు. ఒకవేళ ఏవరైన తప్పని పరిస్థితిలో ఉన్నచో, అతని వద్ద ధనము లేకున్నచో అతడు ఆచరించు సత్కార్యములు, అతడు ద్వేషించు దుష్కార్యములు అతని కొరకు దానముగా స్వీకరించబడును. అంతేగాని అలా కాకుండ ఎవరైతే సత్కార్యములు చేయరో, దుష్కార్యముల నుండి దూరం ఉండరో అలాంటి వారు ధనమును దానము చేసినను ఎలాంటి ప్రాధాన్యత ఉండదు. ఏ విధముగానైతే ఇతరులకు చూపుటకు సల్పు నమాజ్‌లు ప్రయోజనం చేకూర్చకుండా అతని ముఖంపైనే త్రిప్పి కొట్టబడునో, అదే విధముగా దానములు కూడ అతనిపైనే వచ్చును. ఒక విశ్వాసి దానములు చేసినప్పుడు, దు:ఆలను యాచించునప్పుడు తన కార్యములన్నింటిని అల్లాహ్ యొక్క ప్రీతికి అనుగుణంగానే నిర్వహించుటకు ప్రయత్నించుననే నమ్మకం ఉండును. అప్పుడే ఆ కర్మలు అల్లాహ్ యొక్క అనుగ్రహములను ఆకర్షించుటకు అర్హత పొందును. కష్టాల నుండి ఆపదల నుండి ఆ మానవున్ని రక్షించును. ఈ విషయమును గూర్చియే హజ్రత్ మసీహ్ మౌఊద్ అలైహిస్సలాం ఒక సందర్భమున ఇట్లనిరి. దానము, దుఆలతో ఆపద తొలగిపోవును.

(మల్ఫూజాత్ సంపుటి5, పుట 81,82. ఎడిషన్ 1985, లండన్)

దు:ఆలు ఆమోదించ బడుటకు ఎలాంటి స్థితిని కల్గి యుండ వలెనే

విషయమును గూర్చి వారు (స) ఇట్లు తెల్పిరి: "దుఆ ఆమోదము కొరకు మానవుడు తనలో పవిత్ర మార్పు కలిగించుకొనుట అనివార్యము. దుష్కార్యముల నుండి దూరముండక పోయినచో, అల్లాహ్ తఆలా హద్దును దాటినచో దుఆలలో ఎలాంటి ప్రభావము యుండదు".

( మల్ఫూజాత్ సంపుటి 7, పుట 27. ఎడిషన్ 1985. లండన్)

కనుక అల్లాహ్ తఆలా కరుణలను ఆకర్షించు వారమగుటకు అల్లాహ్ తఆలా హద్దులలో యుండుచు, దుఆలు, దానముల వైపు అధిక దృష్టి సారించుచు అధికాధికముగా మనము ప్రయత్నము చేయవలెను.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఒక సందర్భమున మనకు దుఆల వైపు దృష్టి కలిగించుచు ఇట్లనిరి.

"నేను సదా దుఆ చేయుదును. అందుకే మీరు కూడ సదా దుఆ చేయవలెను. నమాజులు సలుపుచు పశ్చత్తాప పడవలెను. ఈ స్థితి ఏర్పడినప్పుడు అల్లాహ్ తఆలా రక్షించును. కుటుంబము మొత్తంలో ఒక్క వ్యక్తి ఇలా యున్నను అతని వలన అల్లాహ్ తఆలా మొత్తం కుటుంబమును రక్షించును".... మరల ఇట్లనిరి, "పటిష్ఠమైన విశ్వాసము కలిగిన వారి వైపు అల్లాహ్ దృష్టి సారించి, వారిని కూడ రక్షించును"...

మరల వారిట్లనిరి. "అల్లాహ్ తఆలా ఎన్నడు ఒక సత్యవంతున్ని మోసగించడు. ప్రపంచమంతయు అతనికి శత్రువుగా మారినను అది అతనికి ఎలాంటి నష్టము కలిగించలేదు. అల్లాహ్ తఆలా చాలా శక్తివంతుడు, అధికారి. మానవుడు తన విశ్వాస శక్తితో అతని రక్షణలోకి వచ్చును. అతని శక్తి, అధికార విచిత్రాలను వీక్షించును. తద్వారా అతనిపై ఎలాంటి అగౌరవ స్థితి రాదు. అల్లాహ్ తఆలా ఎంతో శక్తిమంతుడని, తన విషయములో విజయుడని గుర్తుంచుకొనుము. స్వచ్ఛమైన హృదయముతో నమాజులు సలుపుము. దు:ఆలను యాచించుము. తమ సమస్త బంధువులకు, చిరంజీవులకు ఇదే బోధన అందించుము. పూర్తిగా దేవునికి అంకితమైన వ్యక్తికి ఎలాంటి నష్టము కలుగదు. నష్టమునకు పునాది పాపము".

(మల్ఫూజాత్ సంపుటి5, పుట 67-70. ఎడిషన్ 1985, లండన్)

కావున మనము స్వచ్ఛతతో అల్లాహ్ తాలా సన్నిదిలో మ్రొకరిల్లుచు, అతనినే సహాయమును అర్జించ వలెను. అతడే ఆపదలను, కష్టాలను దూరం చేయును, అతడే శత్రువులను నామరూపాలు లేకుండా నాశనం చేయును. జమాఅత్‌కు వ్యతిరేకంగా వ్యతిరేకులు ఉపయోగిస్తున్న ఆయుధాలను, దాడులను కూడ అతడే నిరుపయోగంగా, నిష్ప్రయోజనంగా చేయును.

అల్లాహ్ తఆలా మనకు పవిత్ర ఖుర్‌ఆన్‌లో కూడ కొన్ని దుఆలు నేర్పించెను. వాటిని అర్థము చేసుకొని చదువవలెను. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం కూడ ఖుర్‌ఆన్‌లో గల దు:ఆల వైపు చాలా వరకు మన దృష్టిని మళ్లించినారు. మనము యాచించిన దు:ఆలను స్వీకరించునని తెలుపుటకే అల్లాహ్ పవిత్ర ఖుర్‌ఆన్‌లో దు:ఆలను నేర్పించినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దు:ఆలనుద్దేశించి తెల్పిరి. అందుకే మనము ఆపదల నుండి దుష్టుల దుశ్చర్యల నుండి రక్షించబడుటకు ఎల్లప్పుడు మనము ఈ ఖుర్‌ఆన్ దు:ఆలను యాచించవలెను. పవిత్ర ఖుర్‌ఆన్ నేర్పించిన ఒక దు:ఆను మనము సాదారణంగా ప్రతి రోజు నమాజ్‌లో పఠిస్తుంటాము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దు:ఆలను పదే పదే యాచించ వలెనని కూడ మనకు సూచించిరి. رَبَّنَآ اٰتِنَا فِی الدُّنۡیَا حَسَنَۃً وَّفِی الۡاٰخِرَۃِ حَسَنَۃً وَّقِنَا عَذَابَ النَّارِ۔ (అల్ బఖరహ్:102) అనగా ఓ మా ప్రభువు మాకు ప్రపంచము నందు కూడ సౌభాగ్యములు ప్రసాధించుము. పరలోకము నుందు కూడ సౌభాగ్యములను ప్రసాధించుము. మమ్ము నరకాగ్ని నుండి రక్షించుము.

హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం దీని గురించి ఇట్లనిరి. "మానవునికి తన మనసుతృప్తి కొరకు రెండు విషయములు అవసరముండును. ఒకటి ప్రపంచపు పరిమిత జీవితములో ఎదురయ్యే ఆపదలు, కష్టములు, ఇబ్బందుల నుండి దూరముండుట, రెండవది అల్లాహ్ తఆలా నుండి దూరము చేయు నేరములు, పాపములు, ఆధ్యాత్మిక వ్యాధుల నుండి మోక్షము పొందుట". మరల ఇట్లనిరి: " ప్రపంచ సౌఖ్యమనగా, శారీరకంగా, మానసికంగా రెండు విధాలుగా అన్ని రకాల ఆపదల నుండి, మలినపు జీవితం నుండి, తలవంపుల నుండి తనను తాను రక్షించుకోవడం.".......

మరల ఇట్లనిరి: ..... మరో దుఆ ఇట్లు గలదు. رَبَّنَا اغۡفِرۡ لَنَا ذُنُوۡبَنَا وَاِسۡرَافَنَا فِیۡۤ اَمۡرِنَا وَثَبِّتۡ اَقۡدَامَنَا وَانۡصُرۡنَا عَلَی الۡقَوۡمِ الۡکٰفِرِیۡنَ۔ (ఆలె ఇమ్రాన్:148) అనగా ఓ మా ప్రభువు! మా పాపములను క్షమించుము. హద్దులు మీరిన మా నడవడిని క్షమించుము. అవిశ్వాసులకు ఎదురొడ్డి దృఢముగా నిలుచుటకు మాకు సాయపడుము. అల్లాహ్ తఆలా పాపములను క్షమించువాడు కానిచో ఇలాంటి దుఆ నేర్పించేవాడు కానే కాదు... **"వఫిల్ ఆఖిరతి హసనతన్"** లో గల పరలోక అంశం కూడ ఈ ప్రపంచ శ్రేయస్సు యొక్క ప్రతిఫలమే." ( దాని ఫలము- దాని కారణంగానే లభించును) "ఒకవేళ మానవునికి ప్రపంచ శ్రేయస్సు ప్రపంచములోనే లభించినచో ఆ శుభపరిణామము పరలోకము కొరకై యుండును."

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 302,303. ఎడిషన్ 1985. ప్రచురణ లండన్)

మరల నరకం నుండి రక్షించబడుటను గూర్చి ఇలా తెల్పిరి. "నరకం అనగా కేవలం పరలోకంలో లభించే నరకం మాత్రమే కాదు. .... ప్రపంచములో కూడ కొన్ని వేల సంఖ్యలో నరకములు గలవు." దానిని గూర్చి మరల వారు (అ) ఇలా తెల్పిరి: ఇందులో అడుగడున కష్టాలు గలవు, భయం కల్గును. బంధువు మిత్రులతో తలెత్తు సమస్యలు, చిత్ర విత్రమైన రోగాలు మొ॥నవి అన్ని నరకములోని భాగములే. మరల ఇట్లనిరి, " అందుకే ఒక విశ్వాసి అన్ని రకాల నరకముల నుండి రక్షించమని దు:ఆ చేయును."

(సేకరణ: మల్ఫూజాత్ సంపుటి5, పుట 190. ఎడిషన్ 1985. లండన్)

మరల పరిస్థితులు క్లిష్టంగా మారినచో, పరిక్షలు ఎదురైన సమయాలలో మానవుని విశ్వాసం స్థిరంగా ఉండదు. అందువలనే శత్రువుకు వ్యతిరేకంగా విశ్వాస పటిష్టతకై, అల్లాహ్ తాలా సహాయమును ఆర్జించుటకై మనకు ఈ దు:ఆ కూడ నేర్పించడమైనది.

ఆ దు:ఆ ఏమనగా " రబ్బనఘ్ ఫిర్‌లనా జునూబన వ ఇస్రాఫన ఫి అమ్రిన వ సబ్బిత్ అఖ్దమన వన్ సుర్‌నా అలల్ ఖౌమిల్ కాఫిరీన్" (ఆలే ఇమ్రాన్: 48) ఓ మా ప్రభువా! మా పాపములను, మేము ఏదేని విషయంలో హద్దులు మీరినచో మమ్ము క్షమించుము, శత్రవులను ఎదుర్కొనుటకై మా పాదములకు స్థిరత్వంను ప్రసాధించుము. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఈ దు:ఆను గూర్చి ఇట్లు తెల్పిరి, " దీని ద్వార తెలియున దేమనగా ఒకవేళ అల్లాహ్ తాలా పాపములను క్షమించదలచనిచో ఈ దు:ఆను నేర్పించేవాడు కాదు".

(చెష్మయే మా ఆరుపత్, రుహాని ఖజాయిన్, సంపుటి 23, పుట 25)

పవిత్ర ఖుర్‌ఆన్‌లో మరో దుఆ ఇట్లు గలదు. رَبِّ اِنِّیۡ لِمَاۤ اَنۡزَلۡتَ اِلَیَّ مِنۡ خَیۡرٍ فَقِیۡرٌ۔ (అల్ ఖసస్:25) అనగా ఓ నా ప్రభువు! నిశ్చయముగా నీవు నా వైపు పంపు ప్రతి మంచికి నేను యాచకుడనే. ఈ దుఆ కూడ చేయవలెను. పవిత్ర ఖుర్‌ఆన్‌లో ఇంకా అనేక దుఆలు గలవు. అల్లాహ్ శుభములను ఆకర్షించుటకు వాటిని చదువు చుండవవలెను. నేను చెప్పినట్లు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మానవుడు స్వచ్ఛతతో అతనిని యాచించినచో వాటిని ఆమోదించుటకే అల్లాహ్ తఆలా

**సర్వమును తమ పోషకునికి సమర్పించు ఇబ్రాహీమ్ (అ) దుఆ**

హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం గారి ఈ దుఆను పవిత్ర ఖుర్‌ఆన్‌లో ప్రస్తావించే కంటే ముందు విశ్వాసులు హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ను ఆదర్శముగా తీసుకోవాలని సూచించడమైనది.

رَبَّنَا عَلَيْكَ تَوَكَّلْنَا وَإِلَيْكَ أَنَبْنَا وَإِلَيْكَ الْمَصِيرُ

"ఓ మా పోషకుడా! నిన్నే మేము నమ్ముకున్నాము. నీ వైపునకే మేము మోకరిల్లుదుము. నీ వైపునకే తిరిగి పోవలసి యున్నది.

(అల్ ముమ్తహినహ్:5)

దుఆలు కోరుచు: సేఠ్ ముహమ్మద్ బషీరుద్దీన్ జమాఅత్ మాజీ రాష్ట్రాధ్యక్షులు ఆం.ప్ర. మరియు కుటుంబీకులు: హైద్రాబాదాద్

ప్రొ॥ ముహమ్మద్ సలీమ్
9949356387
9949146660
Love for All Hatred for None

మస్రూర్ హోటల్
టీ, టిఫిన్, మీల్స్, చికెన్ బిర్యాని, ఫాస్టు ఫుడ్ లభించును.
నాయుడు పెట్రోల్ పంపు, ఖమ్మం రోడ్, వరంగల్, తెలంగాణ
**అన్ని కంపెనీల సెల్ రిచార్జ్‌లు చేయబడును.**

పవిత్ర ఖుర్ఆన్‌లో ఈ దు:ఆలను నేర్పించెను.

ఇంకా ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నేర్పిన దు:ఆలు గలవు. అదే విధముగా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం నేర్పిన దు:ఆలు కూడ గలవు. ఒక దుఆ నాకు దైవవాణి ద్వారా అందినదని తెల్పుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. అనగా అల్లాహ్ తఆలా నాకు ఈ దుఆ నేర్పించెను. -رب کل شیءٍ خادمک رب فاحفظنی وانصرنی وارحمنی మరల ఇట్లనిరి, "ఇది ఘనత గల నామమని మరియు ఈ వాక్యములను చదివినవారు ఆపదలన్నింటి నుండి మోక్షము పొందెదరని నా హృదయములో ఆలోచన కలిగించబడెను".

(మల్ఫూజాత్ సంపుటి 4, పుట 264. ఎడిషన్ 1985, ప్రచురణ లండన్)

జమాఅత్ నంతయు మరియు జమాఅత్ సభ్యులందరిని వ్యక్తిగతంగా కూడ అల్లాహ్ తఆలా అన్ని రకాల నష్టముల నుండి రక్షించుగాక! వ్యతిరేకుల కుట్రను తిరిగి వారి పైనే వేయుగాక!. ముస్లిములకు వివేకము, తెలివిని ప్రసాదించుగాక! అల్లాహ్ తఆలా పంపినవారి పిలుపును వారు వినునట్లు చేయును గాక! ఏకైక సమాజముగా మారి ఇస్లాం యొక్క శాంతి, సామరస్యపు బోధనలను ప్రపంచములో స్థిరపర్చుటకై వ్యాపింప జేయు వారమగుదుము గాక! (ఆమీన్)

నమాజ్ తరువాత నేను మూడు జనాజ నమాజ్‌లను చదువించెదను. అందులో మొదటి జనాజ గౌ॥ ఏవన్ వర్నాన్ గారిది, వీరు బెలైజ్ వాస్తవ్యులు, కొన్నిరోజుల క్రితం 49 సం॥ వయస్సులో పరమపదించిరి. "ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్" బెలైజ్ జమాఅత్ ప్రారంభ అహ్మదీయులలో వీరు ఒకరు. నేటి వరకు ప్రచార కార్యకర్తగా సేవలందిస్తు ఉండిరి. 2014 లో యు,కే వార్షిక సభలో కూడ పాల్గొనిరి. వీరు చాలా విశ్వాసం, అభిమానం గల స్వచ్ఛమైన అహ్మదీయులు. వీరు కొన్ని సంవత్సారాల క్రితమే అహ్మదీయ్యత్‌ను స్వీకరించినను వీరిలో గల విధేయత, వినమ్రత, ఉత్సాహం జన్మత అహ్మదీయులలో కూడ కనిపించదు. అల్లాహ్ తాలా వీరికి ఉన్నత స్థానంను ప్రసాధించు గాకా! ఇలాంటి విశ్వాసులను, త్యాగశీలురను అధికంగా జమాఅత్‌కు అందించును గాకా!

రెండవ జనాజ నమాజ్ సయ్యద్ నాదిర్ సయ్యదీన్ తండ్రి సయ్యద్ గులామ్ సయ్యదీన్ గారిది. వీరు రబ్వా వాస్తవ్యులు. వీరు నాసిర్ ఫైర్ & రిస్క్యూయర్ సర్విస్ ఇంచార్జ్‌గా బాధ్యతలు నిర్వహించు చుండిరి. జులై 23, 2016 న పమ్జ్ హాస్పటల్ ఇస్లామబాద్‌లో 55 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. "ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్". హృదయానికి రక్త సరఫరా చేయు నాళాలో రక్తం గడ్డ కట్టడం వలన వీరు మరణించిరి. వీరి నానమ్మ గారు1905లో ఉత్తరము ద్వారా హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం గారి బైఅత్ చేసిరి. కాని వారి ఇతర కుటుంబ సభ్యులు అహ్మదీయ్యత్‌ను స్వీకరించ లేదు. సయ్యద్ నాదిర్ సయ్యదీన్ గారు 1982లో స్వయంగా అహ్మదీయ్యత్‌ను అధ్యాయనం చేసి బైఅత్ చేసిరి. అ తరువాత కరాచిలో వీరు బి, ఎస్, సి పూర్తి చేసిరి. ఆ తరువాత కరాచిలోనే నివాసం ఏర్పర్చుకొనిరి. కాని 1989 లో వీరు కరాచి నుండి ఇస్లామబాద్‌కు తమ నివాసంను మార్చిరి. మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య జిల్లా స్థాయి సమితిలో అనేక శాఖలలో బాధ్యతలు నిర్వాహించిరి. జిల్లా ప్రధాన కార్యదర్శిగా, మానవసేవా కార్యక్రమాల శాఖలో ఇలా అనేక శాఖలలో బాధ్యతలను చేపట్టిన అవకాశం లభించినది. అంతేగాకుండా అనేక చోట్ల మెడికల్ క్యాంప్‌లను కూడ నిర్వహించిరి. ఇంచార్జ్ రైటర్స్ ఫోరం మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్య జిల్లా ఇస్లామ బాద్‌గా కూడ బాధ్యతలు చేపట్టే అవకాశం కూడ వీరికి లభించినది. ఆ తరువాత 1999లో ఇస్లామాబాద్ నుండి రబ్వాకు తమ నివాసం మార్చిరి. 2000 సంవత్సరములో తమ జీవితమును జమాఅత్ సేవకై అంకితం చేసిరి. నేను తెల్పినట్లు వీరు నాసిర్ ఫైర్ & రిస్క్యూయర్ సర్విస్ మజ్లిస్ ఖుద్దాముల్ అహ్మదియ్యకు మరియు స్పోర్ట్స్ కాంప్లెక్స్ కు కూడ ఇంచార్జిగా యుండిరి. జోడో కరాటే మరియు మార్షల్ ఆర్ట్‌లో చాలా ప్రావీణ్యం గలవారు. ప్రపంచ వ్యాప్తంగా మార్షల్ ఆర్ట్ ప్రోగ్రాంలో పాకిస్తాన్ నుండి ప్రాతినిధ్యం వహించేవారు. వీరు రాబ్వాలో కూడ యువకులకు, బాలబాలికలకు మార్షల్ ఆర్ట్‌కు చెందిన శిక్షణను ఇచ్చేవారు. ఖిలాఫత్ పట్ల చాలా అభిమానం గలవారు. చాలా వినయ విధేయతలతో సేవలు చేసేవారు. సాదారణ మనస్తత్వం గలవారు. ఎల్లప్పుడు వారి ముఖం చిరునవ్వుతో చిందించేది. అనారోగ్యంగా, ఆపదలలో ఉన్నను సంతోషాన్నే ప్రదర్శించేవారు. అల్లాహ్ తాలా వీరికి కూడ వీరి సంతోషంనకు అనుగుణంగా సంతోషంను ప్రసాధించు గాకా!. వీరి సంతానానికి కూడ ఈ ప్రపంచములో సంతోషంను ప్రసాధించు గాకా!. అల్లాహ్ తాలా అనుగ్రహం వలన వీరు వసియ్యత్ చేసిరి. వీరిని రబ్వాలో సమాది చేసిరి. వీరి శ్రీమతి, ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమార్తెలతో పాటు వీరి తల్లి దండ్రులు కూడ వీరి వారసులుగా ఉన్నారు. వీరి పెద్ద కుమారుడు మదర్సతుల్ హిఫ్జ్‌లో పవిత్ర ఖుర్ఆన్‌ను కంఠస్తం చేస్తున్నాడు. అల్లాహ్ తాలా క్రీ॥ శే॥ వారికి ఉత్తమ స్తాయిని అందించు గాకా! (ఆమీన్)

మూడవ జనాజ నమాజ్ గౌ॥ నజీర్ అహ్మద్ అయాజ్ గారిది. వీరు అమేరికాకు చెందిన న్యూయార్క్ పట్టణానికి అధ్యక్షులుగా ఉండిరి. జులై 3, 2016న 69 సంవత్సరాల వయస్సులో పరమపదించిరి. "ఇన్నా లిల్లాహి వ ఇన్నా ఇలైహి రాజివూన్". వీరు మే 23, 1947లో తంజానియాలో జన్మించిరి. 1977లో న్యూయార్క్‌కు చేరుకొని జమాఅత్ కార్యక్రమాలను ప్రారంభించిరి. ముందుగా వీరు ఆర్థిక కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టినను తరువాత కాలంలో సుమారు వీరు 35 సం॥ ఏకదాటిగా న్యూయార్క్‌కు అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహించిరి. న్యూయార్క్‌లో గల అనేక నమాజ్ సెంటర్‌లను ప్రతి నెల ముబల్లిఘ్ గారితో సందర్శించేవారు. ధన దానములలో, ప్రోత్సాహక చందాలలో ఎక్కువగా బాగస్వాములైయ్యే వారు. జమాఅత్ సభ్యులను ఈ మేయిల్స్, ఉత్తరముల ద్వారా ఆర్థిక త్యాగాలలో ప్రోత్సాహించే వారు. జమాఅత్ సేవలను మనస్ఫూర్తిగా, చాలా సంతోషంతో చేసేవారు. యువకులకు శిక్షణ కూడ ఇచ్చెవారు. సాధారణంగా పదవి దారులు తమ తరువాత వచ్చే వారికి బాధ్యతలను గూర్చి తెలుపుటకు ఇష్టపడరు, కాని వీరు మాత్రం చాలా ఉత్సాహంతో యువకులకు శిక్షణ ఇచ్చేవారు తద్వారా రాబోవు కాలంలో యువకులు కూడ ఉత్సాహంతో ధార్మిక సేవలు చేయుటకై ఆసక్తి కనబర్చెదరు. అంతేగాకుండా మస్జిద్‌లలో, నమాజ్ సెంటర్స్‌లలో యువకులను, యువతులను ఉపస్థితులను చేయుటకై క్రీడలను ఏర్పాటు చేసేవారు. లేదా యువకులు, యువతులు వృదా కాకుండా కాపాడుటకై వారిని ఆకర్శించే విధముగా జమాఅత్ యొక్క ప్రోగ్రాములను నిర్వహించే వారు. శిక్షణ తరగతులను ప్రతి వారం లేదా ప్రతి ఆదివారం క్రమం తప్పకుండా నిర్వహించేవారు. తాహిర్ అకాడమి నామముతో నేటికి అచట కొనసాగుచున్నవి. హ్యూమానిటి ఫస్ట్ న్యూయార్క్ శాఖకు వీరు డైరక్టర్‌గా కూడ విధులు నిర్వహించిరి. ఆ శాఖ అభివృద్ధి కూడ వారు చాలా కృషి చేసిరి. వీరు సదర్ గా బాధ్యతలు చేపట్టుచున్నా కూడ నమాజ్ సెంటర్‌లను పరిశుభ్రం చేయవలసి వచ్చినచో స్వయంగా పరిశుభ్రం చేసి చెత్తను ఎత్తి పారవేసే వారు. నమాజ్‌లను క్రమం తప్పకుండా నల్పెవారు. వీరు వసియ్యత్ కూడ చేసిరి. న్యూయార్క్‌లోని బెహష్తి మక్బరలో వీరిని సమాది చేసిరి. వీరి వారసులుగా వీరి కుమార్తె అస్మ అయాజ్ మరియు వీరి శ్రీమతి ఉండిరి, అల్లాహ్ తాలా వీరికి స్వర్గంలో ఉన్నత స్థానంను ప్రసాధించు గాకా! వీరిపట్ల తన దయా గుణం ప్రదర్శించు గాకా! హజ్రత్ మిర్జా తాహిర్ అహ్మద్ నాలుగవ ఖలీఫ గారు మీరు అమెరికా మొత్తంలో ఉదాహరణగా నిలిచిన సదర్ అని, అల్లాహ్ తాలా ఎల్లప్పుడు మిమ్ము ఇలానే కొనసాగించ వలెనని నేను దు:ఆ చేస్తున్నాని వీరిని గూర్చి ప్రస్తావించిరి. అల్లాహ్ తాలా ఇలాంటి వారిని జమాఅత్ అనేకులను ప్రసాధించు గాకా!. 35 సం॥ ఏకదాటిగా వీరికి ఒక స్వచ్ఛమైన అధ్యక్షులుగా సేవలందించు భాగ్యము లభించినది.

అమెరికా అధ్యక్షులు, ఉప అధ్యక్షుల వారు కూడ వీరు చాలా వినయంతో సేవలు చేసేవారు. పాలన వ్యవస్థ కార్యకలాపాలలో కూడ ఇతరుల కన్న ముందు ఉండి సేవలందించేవారు. కేవలం పదవి దారుని వలె కాకుండా ఇతరులతో కలసి ఒక సాధారణ పౌరునిగా కూడ సేవలు చేసేవారని వీరి సుగుణాలను కొనియాడుతు ఉత్తరములు వ్రాసిరి. మొత్తమునకు అల్లాహ్ తాలా వీరందరికి ఉన్నత స్థానమును ప్రసాధించు గాకా! వీరందరిని తన కరుణతో కనుకరించు గాకా! ఆమీన్. నేను ముందుగా తెల్పినట్లు నమాజ్ తరువాత వీరందరి జనాజ నమాజ్‌ను చదువించెదను.

## ప్రత్యేక ప్రార్థనల విజ్ఞాపణ

అసత్య కేసులలో చిక్కింపబడి సంవత్సరముల కొలది ఖైదీలుగా పాకిస్తాన్ జైళ్లలో ఉన్న మన పీడిత అహ్మదీయులందరిని అల్లాహ్ తాలా తన అనుగ్రహముతో గౌరవప్రదంగా విడుదల చేసి వారందరికి తన కరుణ, కటాక్షములతో రక్షణ కల్పించుచు వారికి తారస పడే దుష్టముల నుండి రక్షించు గాక ! ఆమీన్

జమాఅత్ సభ్యులందరు ఇందు కొరకు ప్రత్యేక దుఆలు చేయగలరు,

***"అల్లాహుమ్మ ఇన్నా నజ్అలుక ఫీ నుహూరిహిం వనవూజు బిక మిన్ షురూరిహిం"***

**EDITOR**
SYED RASOOL NIYAZ
**SUB EDITOR:** MOHAMMAD AKBAR
Mobile. :(+91) 9948692101
e-mail :badartel001@gmail.com
website:www.akhbarbadarqadian.in
:www.alislam.org

Title Code: PUNTEL00001
*The Weekly* **BADAR** *Qadian* బదర్ వార పత్రిక ఖాదియాన్
Distt: Gurdaspur (Pb.) INDIA Qadian - 143516
Vol.1. Thursday 01 sep 2016 Issue No.26

**MANAGER**
NAWAB AHMAD
Tel : (+91)-1872-224757
Mobile. : (+91) 94170-20616
e-mail :managerbadrqnd@gmail.com
ANNUAL SUBSCRIPTION:Rs.300/-

**ఒక సర్వోన్నత ప్రవక్త రాకకు హజ్రత్ ఇబ్రాహీమ్ (అ) ప్రార్థన చేసిరి. ఆ ప్రార్థన అల్లాహ్ ఆస్థానములో ఆమోదించబడెను. ఆ సర్వోన్నత ప్రవక్త అవతరించి విగ్రహాల ముందు మోకరిల్లే వారిని ఒక్క దేవుని ముందు మోకరిల్లేటట్లు చేసెను. తరతరాల శత్రుత్వము కలిగి వున్న వారిని శాంతిదూతలుగా మార్చెను. ఆ సర్వోన్నత ప్రవక్త కూడ తన ఉద్దేశాలను ప్రళయ దినము వరకు కొనసాగించుటకు ఒక నిజమైన బానిస గూర్చి ప్రార్థన చేసెను. కనుక ఆ నిజమైన బానిస వచ్చెను.**

*హజ్రత్ అమీరుల్ మూమినీన్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్* **27.10.2012** *తేదీన మస్జిద్ బైతుల్ ఫుతూహ్ - లండన్‌లో ప్రసంగించిన ఈదుల్ అజ్‌హా ఖుత్బా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు ప్రసంగించిరి.

వారిని ఒక ఏకీకృత సమాజముగా చేయు, వారిలో నిజమైన దైవ ఏకత్వమును స్థాపించుటకు ఒకరు అవతరించవలెనని ముస్లిముల ఆనాటి స్థితి ఎదురు చూచుచుండేను. వారి ఆ స్థితి ప్రకటించుచుండెను. ఆనాటి ముస్లిముల స్థితిని హాలి (ఉర్దు భాష మహా కవి) ఇట్లు చిత్రీకరించెను.

نہ ثروت رہی اُن کی قائم نہ عزت — گئے چھوڑ ساتھ اُن کا اقبال و دولت

ہوئے علم و فن اُن سے ایک ایک رخصت — مٹی خوبیاں ساری نوبت بہ نوبت

అనగా వారి ధనము గాని, గౌరవము గాని నిలువ లేదు. అదృష్టము, ధనము వారిని వీడిపోయెను. విద్య, వృత్తి ఒక్కొక్కటిగా వారి నుండి దూరమయ్యేను. క్రమ క్రమంగా విశిష్టతలన్ని దూరమైనవి.

ఈ స్థితి యుండెను. నేడు కూడ ప్రతి ముస్లిం, నాయకుడైనా, సాధారణ ముస్లిం అయినా అధికాధికమైన స్వార్థ ప్రయోజనము పొందుటను ఆశించుచున్నాడు. గతములో నాయకులు, రాజకీయులే ఇట్టి లాభములను పొందటకు ప్రయత్నించేవారు. ప్రభుత్వమును వశపరచుకునేవారు. కాని ఇప్పుడు ప్రభుత్వ ఆశలో మతము పేరున ఉలమాలు (మతపర విద్యావంతులు) కూడ తమ వర్గములను ఏర్పాటు చేసుకొనిరి. ఈ ప్రజలు, విద్యావంతులు వర్గపోరులో పరస్పరము ఒకరు మరొకరి తలలను నరుకుచున్నారు. దీనితో పాటు రాజకీయ పార్టీలు, స్వార్థ ఉగ్రవాద వర్గములు కలిమా పఠించువారిని హతమార్చుచున్నవి. తమ ఈ కఠిన వైఖరిలో సంస్కరణ నిమిత్తం ఏ మాత్రం సడలింపుకు సిద్ధముగా లేరు. వారి ఈ సంస్కరించదగని స్థితిని హాలి 120, 125 సం॥ల క్రితం చిత్రీకరించెను. నేడు కూడ అటులనే కనిపించును. వాస్తవముగా గమనించిన వారికి మరింత భయంకరముగా కనిపించును. ఆశ, ప్రభుత్వము ఒక వర్గమును పూర్తిగా అంధులుగా చేసెను. ప్రజలు తప్పుడు మాటలు చెప్పేవారిని అనుసరింతురు. కాని అల్లాహ్ పంపిన వాని మాటల వైపు శ్రద్ధ చూపక, అతని వ్యతిరేకతలో సర్వ హద్దులను దాటుచున్నారు. అహ్మదీయులకు నష్టము కల్గించుటకు అన్ని ధర్మబద్ధమైన, నిషేధిత పనులను చేయుటకు సిద్ధముగా నున్నారు. చేయుచున్నారు కూడ. అహ్మదీయులను దోచుకొనుట, వారిని నిషేధించుట పుణ్యమే అని భావిస్తున్నారు. ఈ బోధన వీరి ఉలమాలు వీరికి బోధిస్తున్నారు. ఈ తప్పుడు బోధన బోధించే, ఇలా దౌర్జన్యమునకు పాల్పడే వారి గురించే హాలి బహుశా ఇట్లనెను.

'ہوئے روکھ جن کے جلانے کے قابل' అనగా వీరి వృక్షములు ఆహుతి చేయదగినవి.

ఎందుకనగా వీరు ఇస్లాం బోధన నుండి దూరమైరి. వీరు ముస్లిం సమాజములో పీడనము, అశాంతి కల్గించుటకు కారకులైరి. అల్లాహ్ స్వయాన తన హస్తముతో నాటిన వృక్షమే ఇప్పుడు ప్రపంచానికి ప్రయోజనము కల్గించవలసి యుండెను. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం భవిష్యవాణి ప్రకారము ముస్లిం సమాజపు, ముస్లిముల స్థితి ఇట్లైనప్పుడే ఆ వృక్షము నాటబడి యుండవలసినది. ఆ హాదీసులలో ఇట్లు గలదు. ఇస్లాం నామ మాత్రముగా నుండును. ఆ కాలపు ప్రజల మస్జిదులు బాహ్య రూపములో జనావాసమై యుండును. కాని వాటిలో మార్గదర్శనముండదు. వారి ఉలమాలు అచ్ఛాదాము క్రింద ప్రాణులలో అధములుగా నుందురు. పీడనములు వారి నుండే వెలువడును, వారి వైపే తిరిగి పోవును. వ్యాకులత, కలత గల కాలము నా జాతిపై వచ్చును. మార్గదర్శనము కొరకు ప్రజలు తమ ఉలమాల వద్దకు పోవుదురు. అప్పుడు ప్రజలు వారిని కోతులు, పందులుగా పొందెదరు.

నేటి ఉలమాల, ఇతరుల గురించి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిపినప్పుడు, అది అక్షరాల నిజమగుచున్నప్పుడు వీరితో విద్య ఎలా లభించును ? వీరితో పవిత్ర ఖుర్‌ఆన్ విశ్లేషణ ఎట్లు లభించును? వీరి ద్వారా దైవ ఏకత్వము వైపు మార్గదర్శనము ఎలా లభించును ? కాని ముస్లిములు ఇతర జాతుల వలె కాదు. వారిది ఉత్తమ జాతి. ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చిత్రీకరించిన విధముగా వీరి ఈ పరిస్థితి జాతి మొత్తం అయినను, మానవ సంస్కరణ కొరకు అల్లాహ్ అంతిమ కాలమున వారిలో నుండి ఒకరిని పంపునని, అతడు విశ్వాసమును కృత్తికా నక్షత్రము నుండి తీసుకొచ్చునని నమ్మకమును కల్గించిరి. కోల్పోయిన ఇస్లాం వైభవమును అతడు మరల గట్టి పునాదులపై నిలుపును. ముస్లిములందరిని, సత్య స్వభావము గల వారందరిని ఏకము చేసి ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం పతాకము నీడన చేర్చును. వారిని ఏకైక జాతిగా తీర్చిదిద్దును. అతడు ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం నిజమైన ప్రేమికుడిగా నుండును. కనుక ఆం హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం యొక్క ఈ సందేశముపై ప్రజలు దృష్టి సారించవలసిన అవసరము గలదు. దీనిని గ్రహించవలసి యున్నది. "విశ్వాసమును కృత్తికా నక్షత్రము నుండి తీసుకొచ్చేవానికి సహకరించ వలయును". నేడు ప్రపంచములో ముస్లిం ప్రభత్వములు గలవని మనమందుము. సుమారు ప్రపంచములోని అర్థ భాగములో ముస్లిం ప్రభుత్వములు గలవు. ముస్లిం దేశములను ఐకమత్యముగా వుంచుటకు ముస్లిం దేశముల ఒక సంఘము కూడ గలదు. కాని ఈ సంఘపు ప్రభావము ముస్లిం ప్రపంచముపై ఏ మేరకు గలదు ? ఏదేని ప్రభావము కనిపిస్తున్నదా ? వాస్తవానికి ముస్లిమేతర సంఘముపై ఈ సంఘంపు ప్రభావము ప్రత్యక్షమై యుండవలెను. కాని జరుగుచున్నదేమనగా వారి దేశములోనే అనగా ముస్లిం దేశములలో వారి మాటలను వినేవారెవరు లేరు.

నేడు పెద్ద పండుగ. బలిదానపు పండుగ. దైవాదేశాను సారము హజ్రత్ ఇబ్రాహీమ్ అలైహిస్సలాం తన కుమారుడు హజ్రత్ ఇస్మాయీల్

(2వ పేజిలో చదువుము)




Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of the Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz